# పనిమనిషి

## 1

వేళకారి అనే చిత్రం చూసి, అదంతా బ్రహ్మద్వేషం వల్ల, అలాకక్షఅల్లి నేరం అగ్రకులానిదే అనీ లోవర్ క్లాసెస్ నీతి గలవనీ తీశారకున్నది కామిని, పనిమనిషిని మార్టర్‌గాతీసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు అనివ్యాఖ్యవ్రాసి దినపత్రికి పంపింది కామిని అమెకాలమిస్ట్ వారం వారం ఒక కాలమ్ పంపుతుంది. పాతచిత్రాల్లో నేరంతక్కువకులస్థుల మీదికినెట్టి, ధనాశివల్ల వాడలాచేశాడని చిత్రాలతో చూపేవారు తక్కువ వర్ణం వారు ధనానికి లొంగుతారని అప్పటివుద్దేశం, జూడాస్ కాసీని వెండినాణేలకోసం జీసస్‌ను గుర్తుచూపించాడని బైబిలకథ వారికి వర్ణభేదం లేదు, యూదులే జీసస్‌ని క్రాసిఫై చేయించారని, వారిని అసహ్యంచుకున్నారు యూదులలోని మేధావులు పండితులూ కొంతమంది విడిబడి క్రిస్టియానిటీ అనే మతాన్ని లేవదీశారని మరొకవాదమున్నది. మనిషితత్వానికి కులానికీ సంబంధం లేదని తేల్తుంది. అలాటి పరిశోధన పత్రించదివింది కామిని.

## 2

కామిని మూడుజాబ్స్‌చేస్తున్నది మొదటి యిల్లు దిద్దుకు రావటం అప్పకాకుండా సరిపెట్టటం రెండుపియానో లెసన్స్ వారానికి మూడుపార్లు, క్లబ్‌కెళ్ళియివ్వటం లైయోనెస్ క్లాబ్‌సెక్రటరీ నడిగి, అనుమతిపొంది, క్లబ్ ప్రెసిడెంట్‌నీ మెప్పించి, నాళ్ళమ్మాయికి నేర్పుతానని తానే ఆపని యేర్పాటు చేసుకున్నది, మూడవది, పత్రికాధిపతిని పట్టుకుని. వ్యాఖ్యాతగా ఒకకాలమ్

వంపటానికి, ఒప్పందర తెచ్చుకున్నది. ఓపికవుండిగాడు వన్ను తెచ్చుకున్నదీ ఖర్త సుజనజీవనరావు వచ్చేజీతంరా ళ్లే సరిపెట్టు అంటాడు మరోనాలుగు డాళ్లు సంపాయిద్దామనుకోడు గాంధేయుడు కావల్సినదానికన్న యెక్కువ సంపాయించేవాడు దేశద్రోహి కావాల్సినదాని కన్న యెక్కువతినేవాడు ప్రజా ద్రోహి అదీ అతనివాదన కొంతచాదస్తం. కొంతమర్యాదా. గౌరవం నిలుపుకోటానికి అతనిజీతం బొటాబొటీగాసరి పోతుంది ఒక్కొక్కసారి అప్పుచేయాల్సివస్తుంది చేయడు నిష్ఠూరాలు వింటాడు.

ఇంటి పనిచేయడానికి పనిమనిషి కుదురుతుంది. వచ్చి పోయే బంధువులనే మాటలు పడలేక, దాష్టికం భరించలేక చెప్పకుండా మానేస్తారు. పైడమ్మ అనే గొల్ల అమ్మాయి తొమ్మిదోసారి కుదిరిన పనిమనిషి.

మానేస్తేప్పుడు చెప్పమానేయి. అని ఒప్పందం చేసుకున్నారు ఆలుమగలు, అలాగే బాబూ! దొంగలాడావని అంటే మాత్రం వూరుకోను బుజువు చేయాలి చేయలేకపోతే వూరికేనే నిందవేస్తే మానేస్తా నాకు జరగకగాదు పనిలోకొచ్చేది మా ఆయన మీఆఫీసులో నౌకరీ చేస్తున్నాడు ఆళ్లు మంచోళ్లు అయ్యమ్మ పనంతా చేసుకుని వుద్యోగానికూడా యెల్లావున్నది నువ్వు సేయాల యెల్లుఅని తరిమినాడు అని నవ్వింది పైడమ్మ

ఆలుమగలూ నవ్వారు.

వచ్చిపోయే చుట్టాలతో నెగ్గుకొస్తున్నది పైడమ్మ మానేయాలనిపించినా మానేయలేక పోతున్నది. చదువనూ

వ్రాయనూ నేరుస్తున్నాది అదొకకారణం కామిన్కే నేర్పు తున్నది. సంఘపద్ధతుల ప్రకారం నేర్పుతున్నది. రెండు బాబు గౌరవంగా చూస్తాడు పైడమ్మా! అని నోరారా పిలుస్తాడు-

క్రిసిస్ రానేవచ్చింది పని మొదలెట్టియాడాది అయింది.

కామిని తల్లి అప్పొ వచ్చారు, అడుగులోనే హంసపాదు.

ఇల్లుసరిగా చిమ్మవేం పైడీ! రెండునిమిషాల్లోనే చిమ్ముట మైపోయిందీ? అన్నది తల్లి.

కామినికి బస్ టైమ్ వెళ్ళబస్ అందుకోవాలి,

పైడమ్మయెదురు తిరిగి నిలబడి అడిగింది. యెంత యెంతసేపు చిమ్మాలి? పద అన్నది చీపిరాడిస్తూ తావలా వుం డాల అన్నది. ఇద్దరూవెళ్లారు. వక్కార్రగంట చిమ్మింది పైడమ్మ.

నాలుగురోజులు గడవలేదు. తల్లి అరుస్తున్నది మరో పెట్టియలే పైడీ! నాబట్టమురికి పోనేలేదు సబ్బులో నానపెట్టావా

అమ్మగారు బట్టలన్నీ తెల్లారుతూనే సబ్బుకలిపిన నీళ్లలో నానపెట్టి వుంచుతారు అన్నీ కోలాయికింద వుతికినాను, నిది స్పెషల్‌గా వుతకాలా? అన్నదికోపంగా. పోయి తాడుమీద బట్టలాగి నీళ్లలోముంచి, అందరికీవినబడేట్టు ఫెడీ ఫెడీబండ బాది, గట్టిగా పిండి మళ్లా ఆరేసింది.

అన్నిటికీ యెదురుతిరిగి జవాబిస్తుందేం? అన్నది తల్లి ఇరివట్నంగదూ. సాటి పనివాళ్లను చూసి నేరుస్తుంది కాలం మారలేదూ? నువ్వుదానిమీద దాష్టీకం చేయకు పనిచేసివెళ

పోతుంది. ఇక్కడంతె అని కామిని బయలుదేరించి. చెప్పా లెక్కించుకుంటున్నది.

నువ్వు దానివక్షం పలుకుతావేం కాముా దానికింకా పొగరెక్కదూ? అని అరిచింది తల్లి.

మీవూళ్లో మీయింట్లోవుండి అక్కడి పనిమనిషి చేత పని చేయించుకోరాదూ? యెందుకొచ్చి నావూ. నామీద అరవటానికా అని వెళ్ళిపోయిందిపైడమ్మ వారంగడిచింది, తల్లి నిలబడి మాస్తున్నది పైడమ్మ యిల్లుచిమ్ముతున్నది, కామిని అవ్వ వచ్చింది.

నా లక్ష్మి సబ్బుతీశావు యిచ్చేయి. అన్నది పైడమ్మతో తీశానూ నాజన్మ చెడా, నేతీస్తుండగా నువ్వుచూసినావూ. అన్నది నిలబడి.

చూశాను. అన్నది అవ్వ.

చూస్తూవూరుకున్నావేం? మీదబడి లాక్కొకపోయావా? యిచ్చేయి. అనిమీదికొచ్చింది అవ్వ చెయ్యిజాపింది నేతీయలేదు, అనుమానం మీద అంటున్నారు. యెంతుంటదీ సబ్బు కరీదూ?

పదిరూపాయలు.

ఓస్, యింతేగదా. ఇంత తీసుకో పది నోటు బాబు యియాలే జీతమిచ్చినాడు బాబు చేతి గడియారంపోతేనే బాబు నన్ను నిలేయలేదు యెక్కడపెట్టుకున్నానో గుర్తురావటంలేదు, దోవలో జారిపోయిందేమో దాని గొలుసువదులైంది. పైడమ్మ నేమనకు అదట్లాటిగాదు? అన్నారమ్మగారితో, నేనింతమటుక్కూ

యేయికటిమడుసులచేత్తా దొంగనవి పించుకోలేదు అనినోటిచ్చి!
యిల్లుచిమ్మేసి వెళ్లిపోయింది పైడమ్మ సాయంకాలం వచ్చై
పోయింది.

అప్ప పదిరూపాయలనోటందుకుని నవ్వుకుంటు అన్నాది
ఇవాళమంచి సినిమాచూసిరావాలి టివి లోని మంచివి రావటం
లేదు అని టివి ఆన్ చేసిచూసింది,

మళ్లా నాల్గురోజులు గడిచాయి. కొబ్బరిబొండాం తెమ్మని
కొబ్బరినీరు తాగాలని వున్నాదని అయిదునోటు పైడమ్మ
కిచ్చింది అప్ప పైడమ్మ యెదురుగా వున్న పాన్‌షాపుకెళ్ళి
బోండాం పెచ్చుతీయించి కన్నంవేయించి, పుల్లవేయించి
తెచ్చి అప్పకిచ్చి, రూపాయినోటిచ్చింది,

రెండురూపాయిలే వచ్చిబోండాం, రెండురూపాయలు
కాజేశావు. నీకు కమీషనివ్వాలా? పనిమనిషన్నీ చేయాలి.

నువ్వెళ్లి బోండాంవెలకనుక్కో నాలుగే నువే తెచ్చు
కుంటే కమీషన్ నీకేమిగిలేది - వచ్చేపోయే చుట్టాలు చెప్పే
పన్లన్నీ చేసిపెడతానని, నేనొప్పుకోలేదు. అని బట్టలుకటానికి
పరుగెత్తింది పైడమ్మ

ఆరోజు ఆదివారం పైడమ్మ రెండున్నరకేవచ్చి చెట్టు
కిందగిన్నెలుతోముతున్నది. కుంకుడు పిందులు రాలితె,
చితక్కొట్టి వాటితో తోమి స్టీలుగిన్నెలు మెరుస్తుంటే నవ్వుతు
న్నది, తన మీదచెప్పే నేరాలు వినబడుతున్నాయి.

దాన్ని మాన్పించే కామా ఇవాళేపొమ్మను దానికి చేతి
వాటం బాగావున్నది. ఆది తల్లి గొంతు.

పైడమ్మ గిన్నెలు తెచ్చి వరండాలో బోర్లించి నిలబడింది.

యెన్ని నేరాలు చెప్తానామీదా దొంగతనం గూడానా? ఋజువు చేయాలి. వూరికే అంటేగాదు. మీవస్తువు నాచేతులో వుండగా పట్టుకోవాలి. నేను నిన్ను పట్టించనా. పెట్టెతాళం తీయి. రా. చూద్దాం యేమేమి దాచావో చెప్పనా? అన్నది ధైర్యంగా.

తల్లి మారుమాటలేకుండా మిర్రిచూసి, పక్కగాచూసి పోబోయింది. కూతురెదురుగావచ్చింది,

అమ్మానాకొత్తసబ్బు యెలుకకొరికి, కొరికి. కిందబడేసింది. ఇదుగో. అని సగం అయిన సబ్బుచూపించింది.

పైడమ్మ గొంతు పెద్దదైంది. మరినన్ను దొంగ అంటివే అదుగో సబ్బు నావదినోటు నాదినాకిచ్చేయి. రెక్కలకష్టం మీద బతికేదాని సొమ్ము కావాలా? అవదిరూపాయలతో మేడ కడతారా? అన్నది.

అప్పవెళ్ళి, పాతది చిరిగినది, తడిసిన పదినోటు తెచ్చి పైడమ్మమీద పడేసింది.

ఈనోటు చెల్లుతుందా? ఇంద, ఈనోటుతో సినిమాకెళ్లు అని వెళ్లిపోయింది.

3

వీళ్ళద్దరితో వేగుతుండగా, సుజనజీవనరావు బంధుగులు దిగబడ్డారు యాత్రలు చేసి వస్తూ దోవలో నేగదా అని శ్రీకూర్మం

అరసవిల్లి, అన్నవరం సింహాచలం అవీకానిచ్చిపోవాలని దిగారుట అందరూ సింహాచలం బస్సెక్కివెళ్ళిపోయారు, ఒకబ్బాయి వుండిపోయాడు, ఎమ్మెస్సీలోగానీ లాలోగానీ సీటిప్పించాలిట ట్రైచేస్తానని చెప్పి సుజనజీవనరావు ఆఫీసు కెళ్ళాడు

ఆ అబ్బాయి కాఫీటిఫిన్లూ కానిస్తుండగా కామినితల్లి వచ్చి దుడుకుగా మాట్లాడి నొవ్వనాడింది అ అబ్బాయి, తినేతినేవి వదిలేసి. కప్పులోని కాఫీ ఒలికిమీదబడితే దులుపుకుంటూ లేచి వెళ్ళిపోయాడు-

మధ్యాహ్నం భోజనం వేళ్ళకి సుజనజీవనరావు వచ్చి చూస్తేలేడు పిల్లలూ పైడమ్మా యేమిజరిగిందీ చెప్పారు-

సుజనజీవనరావు మనుషుల్నీ పోలీసు ఫ్రెండ్సునీ పట్టుకుని నాల్గువేపులాపంపి వెతికించాడు, గుర్తులూ గుడ్డలూ వర్ణించాడు, యూనివర్సిటీగేటు పద్దరాతి మీదకూచుని వున్న అబ్బాయిని కామిని కొడుకు గుర్తించాడు, ఆటోలోయెక్కించి యింటికి తెచ్చి అప్పగించారు పోలీసులు-

స్నానం చేయించి, మంచిబట్టలు తొడిగించి, తానే సర్వ్‌చేసి తిండితినిపించాడు సుజనజీవనరావు- పొద్దూకింది తక్కినవాళ్ళువచ్చేశారు అందరూ ఆరుబయట కుర్చీలలో కూచుని మాట్లాడుకుంటున్నారు-

తల్లీ అప్పా వచ్చి సీనువేశారు స్టూడియోలో షూటింగ్ జరుగుతుంటే చూస్తున్నట్టు వుండిపోయారు.

నా కూతురు కెనాడేంచేశారు యేముఖాలు పెట్టుకొచ్చారు పురుడుపోశారా పచ్చాంమదారి పుణ్యవచనం చేయించారా పుస్తెలేకట్టనీకుండా ఆపేశారు అని రగడలు చదివింది. అవ్వ వంతపాడుతూ అభినయం పట్టింది చదువులు చెప్పించాలా పెట్టి కొనివ్వాలా? అనితానూ చేతులుతిప్పింది. చిలికిచిలికి గాలి వానయ్యేట్టున్నాదని ఆలుమగలిద్దరూ అందరిర త్తపోటూ తగ్గించాలని కొంత మందిని టాక్సియెక్కించి సినిమాచూడమని తోలారు కొంతమందిని రెస్టారెంటులో భోజనం చేయమని స్కూటరూ, మోటర్ సైకిలూ నస్లైచేశారు ఫోన్ చేసి బెస్ట్ హోటల్లో ఫామిలీరూమ్ రిజర్వ్ చేయమని,

ఇందిభవనమల్లేవుంటుంది హోటల్ చూసివుండిరండి. అని కొంత మందిని బండెక్కించాడు సుజనజీవనరావు, తుపాను ఆపేయగలిగానని గర్వించాడు.

ఇంకాకొన్ని పుణ్యస్థలాలు, వెంకటేశ్వరాలయం కనక మహాలక్ష్మి, వంటివి ఉన్నాయన రెండవజాబ్ బంధువులుండి పోయారు.

మరునాడు ఝుల్లుచిమ్ముతున్నది పైడమ్మ తల్లినిలబడి పెదిమలు కదిలిస్తూగొణుగుతున్నది.

పైడమ్మ నిలబడి నవ్వుతూ అన్నాది. యేటంటున్నావు? కూతుర్నిచ్చుకుని బాబు వేపువారితో జగడమాడితే మంచిదేనా బాబు నీకూతుర్ని ఒగ్గేయడూ?

నేనేంనాకూతుర్నివ్వలేదు. వాడే మాయమాటలు చెప్పి నాకు చెందకుండా తెచ్చేసుకున్నాడు నాకూతుర్ని ఒనంపా

యించి నాచేతులోపోసి కూతుర్ని నానుండి విడదీశాడు వంచ
కుడు. అని కనుబొమ్మలు కదిలిస్తూ చిటచిటలాడింది.

హవ్వ! మాబాబులవలా అనచ్చా? అల్లుడుగదూ! కూతుర్ని
మళ్ళా యింటికి తోలుకెళ్ళకపోయావా? నువ్వే మరోకూతుర్ని
యెంటేసుకునివచ్చావేం సిగ్గులేకండా. అని నవ్వుతూ దొడ్లోకి
పరుగెత్తింది.

తల్లి యెర్రగా చూసింది.

సుజనజీవనరావు చెల్లెలు సుభద్ర తనపట్టుచీర జరీ
అంచూ, జరీపువ్వులున్నది పుతకమనిస్తే, పైడమ్మ బండకేసి
బాది చింపిందని అన్నతో పితూరీలేవదీసింది.

అక్కడే నిలబడి యెండినగుడ్డలు మడతలుపెడుతున్న
పైడమ్మ, అదిజరీగాదు బాబూ! పట్టుపోగులు అది పాతచీర
డ్రైక్లీనింగ్‌కిమ్మన్నారు మీసెల్లిగారు. నిన్నయిచ్చి వచ్చాను.
ఇయాల తెచ్చిచ్చినాను పాతవలాగే చిరుగుతాయి. లేదా
కన్నాలు పడతాయి. అన్నాది,

సుజనజీవనరావు అల్మరతీసి చీరా రవికగుడ్డావున్నా అట్ట
పెట్టె తెచ్చిదారంవూడదీసి మూతతీసి చెల్లికి యెదురుగా బల్ల
మీదుంచాడు.

అదికట్టుకో సుభద్రా? యెలాగో నీకు చీరపెట్టాలని మంచి
పట్టుచీర తెచ్చానిన్న నే అడవడుచు యింటికివస్తే చీరన్నా
పెట్టాలని తెలియదు రైలు ఛార్జీలూ యివ్వరు. ఇద్దరూ నంపా
దన వరులే అని అమ్మబాధపడుతుందని తెచ్చా. ఆచిరిగిన
చీర దానికివ్వేయి. అన్నాడు.

కాని సుభద్రయివ్వలేదు చీరతీసికెళ్లి మడతపెట్టిపెట్టెలో దాచింది.

యెందుకూ యివ్వటం యెన్నిరోజులుండబోయినా మిక్కడా? అదిస్తే స్టీలుగిన్నెయిస్తాడు అని కొత్తచీరకట్టుకోటానికి పెట్టివట్టుకు గదిలోకి పోయింది పైడమ్మ గుడ్డలు బొత్తిపెట్టి అల్మారలో వుంచి వెళ్ళింది.

అలాదేవదానవ యుద్ధం పక్షంరోజులు జరిగింది.

4

కామిని తలదువ్వుకుంటున్నది. పైడమ్మ యిల్లు చిమ్ముతున్నది చిక్కుమెల్లిగా తీస్తున్నాది కామిని

పిల్లలు యిద్దరు ట్యూషన్‌కు వెళ్లారు ఇద్దరువాకిట్లో ఆడుకుంటున్నారు.

బాబూ నెందు కొగ్గీయటు మీసంపాదనమీది? అనడిగింది పైడమ్మ.

వెంటుక్రలు తెగిపోకుండా చిక్కుతీస్తూనే అన్నాది కామిని ఒగ్గెసే మరాడు పడతాడు వాడూ యింతేననుకో, నాసంపాదనడగటంలేదు నేఖర్చు చేసుకుంటుంటే అడ్డువడటం లేదని గమనించి ఒగ్గేయలేదు అన్నాది పైడమ్మనిలబడినవ్వింది.

పిల్లలు యిబ్బందులు పడతారని చూశాను పైడమ్మా మంచి పని చేయలేదంటావా? అన్నాది కామిని చిక్కువిడిపోయింది జడ అల్లుకోటం మొదలెట్టింది.

పైడమ్మ చిమ్మటంసాగించింది అనను మీరు చెప్పింది నిజమేనమ్మా నేను యేడు మానువులాడాను వీడుయేడోమనువ వీడన్నాదయగా గౌరవంగాచూస్తాడేమోనని ఆశతోవున్న మాకులంలో యేడుమనువులకు కుం పెద్దలు పర్మీషనిస్తారు, అన్నది. వక్కలుదులిపి వేసి మళ్లా చిమ్మతున్నది. కామిని నవ్వుతూ జడఅల్లుకుంటూ అడిగింది,

అన్ని మనువు లెట్లా ఆడావూ?

మొదటి మనువు మావాళ్లే చేశారు వదోయేట అత్తింటికి తోలేశారు. వాడుయేదోయివ్వలేదని బాదుతూ వుండేవాడు దెబ్బలు తినలేక, యెదిరించే శక్తిలేక పారిపోయివచ్చేశా రెండొమనుపు కుదిర్చాడు అన్న బాగానేవున్నాము గానీ, పొద్దూకులూపనే, తాగొచ్చి చెడవాగుతూ, తెల్లార్లూ నీద్ర పోనివ్వడు. తెల్లారిపనిలోకెల్లాల లేపకు అంటే వినలేదు. కుల పెద్దలతో చెప్పి వదిలించుకుని ఆడుపెట్టిన సొమ్ము ఆడికిచ్చేసి వచ్చేసివాను మూడోమనువు పిన్నమ్మ కుదిర్చింది. ఆడు దొంగలాడమని పోరుపెట్టేవాడు యెవురింటోనో పనిచూపేవాడు. డబ్బుపెట్టి పేకాటాసినిమాలూ వాడివాళ్లూ అంతే పట్టుపడతానని బయమేసి సొమ్ముయిచ్చేసి తప్పచూపి కులపెద్దల సలహామీద్దే ఒగ్గేసినాను నాలుగోవాడు వయసు మళ్లినోడు యెప్పుడూ నాలుగోవాడు వయసు మళ్లినోడు యెప్పుడూ అనుమానమే ఆడితోపోతన్నావీడితో తిరుగుతున్నా వనేవాడు. బుజువుచేయి అంటేవినడు. విసుగేసింది మంచిచీరారైకా కట్టనివ్వడు. పూలు పెట్టుకోనివ్వడు. చేతులోడబ్బు సూడగానే, అదెక్కడిది? యెవుడిచ్చినాడని రొష్టుపెడ్తాడు. అయిదోవాడు మంచోడే పాముకాటేసింది పోయినాడు, ఆరోవాడు జల్సారాయుడు

పిన్నాడే, దుండగులతో తిరగకు అందిన దానితోనల్లా కోపోకు అంటీనవ్వే వాడు కొట్లాటల్లో చిక్కుకుని కత్తిపోటుకుగురి అయినాడు. అని కనవుపోగుచేసి ప్లాస్టిక్‌బుట్టలో పోసింది.

మరి పిల్లలు కలగలేదా? ఆడపూర్తిచేసింది కామిని.

కలిగారు. కులపెద్దలిచ్చిన తీర్పుకు ఒప్పుకుని మగదిక్కవాలంటే యిచ్చేసివస్తా నువేపెంచుకోఅంటే నేనేతెచ్చుకుని పెంచుకుంటా ఆదిదగ్గరున్నా ఆబిడ్డలూ వచ్చిచూసిపోతూ వుంటారు ముప్పైయేళ్లయినా వీండని పైడమ్మ నిర్వికారంగా అన్నాది.

నామేనత్తా, నానమ్మా, నాతండ్రి నాదగ్గరేవున్నారు. వాళ్లు చూస్తారు అని బుట్టతీసుకు దొడోకెళ్ళిపోయింది పైడమ్మ.

((((o))))